17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 22 ఫిబ్రవరి 2024
పేజీలు : 9

# చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై బిజెపి జెండా ఎగురవేస్తాం

### కామారెడ్డి ఎంఎల్ఏ రమణారెడ్డి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21)ః దేశంలో రాముడు, మోదీ పవనాలు బలంగా వీస్తున్నాయని కామారెడ్డి ఎంఎల్ఏ రమణారెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై బిజెపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని అనంతగిరి గుట్టలో ఉన్న హరిత రిసార్ట్ లో జిల్లా బిజెపి అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మిగతా 3లో

# కొత్తూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

### కొత్తూర్ మున్సిపాలిటి బడ్జెట్ సమావేశంలోషాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21): కొత్తూరు మున్సిపాలిటీని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. కొత్తూరు మున్సిపాలిటీ సమావేశ భవనంలో బుధవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బాలాజీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య యాదవ్, కౌన్సిలర్లు ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కొత్తూరు మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. 2024-25 సంవత్సరానికి గాను కొత్తూరు మున్సిపాలిటీకి ఆదాయం 62 కోట్ల16 లక్షల 70 వేల రూపాయల సమకూరగా, వ్యయం 62 కోట్ల7లక్షల 97 వేల రూపాయలని , మిగులు బడ్జెట్ 8 లక్షల73 వేల రూపాయలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు రైల్వేగేటు నుంచి కుమ్మరిగూడా గ్రామానికి వెళ్లే దారితోపాటు కొత్తూరు నుంచి పోలీసుస్టేషన్ మీదుగా వినాయక స్టీల్ పరిశ్రమ వెళ్ళే దారి వరకు పనులు త్వరలో పూర్తి చేస్తానని ఆయన అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను మంజూరు చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామి ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్,మాదారం నర్సింహ్మాగౌడ్, వీరమోని హేమ ముదిరాజ్, చింతకింది చంద్రకళ, సోమ్లానాయక్, జండగూడెం అనిత, పీర్లగూడెం మాధవి, కమ్మరి జయమ్మ, బ్యాగరి ప్రసన్న లతతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌కు చేరిన... బీజేపీ విజయ సంకల్ప యాత్ర

- నియోజకవర్గంలో యాత్రను విజయవ ంతం చేద్దాం
- పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొనాలి
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్కా వేణుగోపాల్ పిలుపు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21) : మరోసారి మోడీ సర్కార్ అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఈ నెల 20న ప్రారంభమైన విజయ సంకల్ప యాత్రల్లో భాగంగా... మంగళవారం నాడు వికారాబాద్ జిల్లాలో ప్రారంభమైన ఈ బీజేపీ బస్సు యాత్ర నేడు రాజేంద్రనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోకి చేరుకోనుంది. శంషాబాద్ మండల పరిధిలోని రామంజపూర్ గ్రామంలో రాజేంద్రనగర్‌లోకి ప్రవేశించనున్న ఈ యాత్ర పెద్ద తూప్రా గ్రామం వరకు కొనసాగుతోంది. కాబట్టి పార్టీ విజయం కోసం ప్రతి ఓటరును కలవాలనే లక్ష్యంగా సాగుతున్న యాత్రలో నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త బాధ్యతతో కదలి బైక్ ర్యాలీగా యాత్రలో పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్కా వేణుగోపాల్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ విజయ సంకల్పయాత్రలో ముఖ్య అతిధులుగా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, మధ్యప్రదేశ్ బీజేపీ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మురళీధర్ రావు, నిర్మల్ శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి తదితరులు హాజరుకానున్నారని, వారందరికీ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ పార్టీ తరపున ఘన స్వాగతం పలుకుదామని వేణుగోపాల్ పిలుపునిచ్చారు.

# మూడవ సారి మోడీని ప్రధాని చేయడమే లక్ష్యం

-80శాతం హిందువుల మనోభావాలు కాపాడి అయోధ్య నిర్మాణం
- రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్
-చేవెళ్లలో విజయసంకల్ప బస్సుయాత్ర విజయవంతం



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 21) ఃమూడవ సారి మోడీని ప్రధానిగా చేయడమే బీజేపీ కార్యకర్తల లక్ష్యమని జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. విజయ సంకల్ప బస్సుయాత్రలో భాగంగా బుధవారం రాత్రి చేవెళ్ల మండల కేంద్రానికి చేరుకుంది. ఈవిజయ సంకల్పయాత్రకు ముఖ్యఅతిథులుగా రాజ్యసభ్యులు, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, మధ్యప్రదేశ్ ఇంచార్జీ మురళిధర్‌రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట్‌రమణారెడ్డి హాజరై కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. మిగతా 2లో

# జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- ఎంపీ నిధులను మార్చి నెలాఖారులోపు వినియోగించాలి
- పెండింగ్ పనులపై గుత్తేదారులు అలసత్వం వహించరాదు
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః జిల్లా వ్యాప్తంగా అన్ని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని,ఎక్కడ కూడా పనులను అపరిష్కృతంగా లేకుండా చూడాలని ఈ విషయంలో అధికారులు సమన్వయంతో పనులను చేపట్టాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

మిగతా 3లో

# మూడవ సారి మోడీని ప్రధాని చేయడమే లక్ష్యం




**మొదటిపేజీ తరువాయి...** ఈసందర్భంగా డా.కె.లక్ష్మణ్ మాట్లాడుతూ....మోడీ దేశాభివృద్ధితో పాటుచరిత్రాత్మక నిర్ణాయాలు తీసుకున్నారని తెలిపారు. 80శాతం హిందువుల మనోభావాలు కాపాడి అయోధ్యలో రామమందిరం నిర్మించారన్నారు. 80శాతం హింధువులను కాంగ్రెస్ అగోరపర్చిందని మండిపడ్డారు. పదేళ్ల మోడీ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి తెలపాలన్నారు. కాంగ్రెస్ హయంలో 12లక్షల కోట్ల కుంభకోణాలు, అకాశం, భూమి, సముద్రాల్లో అవినీతిలకు పాల్పడిందని విమర్శించారు. మచ్చలేని నాయకుడు, నీతినిజాయితీగా పనిచేసింది నరేంద్రమోడీ అని తెలిపారు. తన బిడ్డల రాజకీయాల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పాటుపడుతుందని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఎజెండా లేదని విమర్శించారు. కుటుంబాల కోసం పనిచేసేది కాంగ్రెస్, బీఆర్ఎస్ అని, దేశం కోసం పనిచేసేది బీజేపీ అని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం వేల కోట్లకు పడగలేత్తిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా భూస్థాపితం చేస్తామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ దొంగనాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ గొడుగు కింద అవినీతిపరులు ఉన్నారని చెప్పారు. తెలంగాణలో రైల్వే కోసం మోడీ ప్రభుత్వం రూ. 4వేల400కోట్లు మంజూరు చేసిందన్నారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే మూడవ సారి మోడీ ప్రధాని కావాలని కోరారు. అనంతరం మధ్యప్రదేశ్ ఇంచార్జీ మురళీదర్‌రావు మాట్లాడుతూ.... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు దొంగ పార్టీలేనని, ఇద్దరిని నమ్మితే మోస పోతామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో తడాఖా చూపించాలన్నారు. 500ఏళ్లలో పరిష్కారం కాని సమస్య మోడీ పరిష్కరించి అయోధ్యలో రామమందిరం నిర్మించారని చెప్పారు. మోడీని ఓడించేందుకు కుటుంబ పార్టీలు ఏకమవుతున్నాయని మండిపడ్డారు.దేశంలో బీజేపీ ఉంటేనే మాఫీయా, అవినీతి అరికట్టడం జరుగుతుందన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే మోడీ ప్రధాని కావాలని తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట్‌రమణారెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల అభ్యర్థి దొరక్కా పక్కా పార్టీ నుంచి తీసుకున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు లాంటిదని, ఆ పార్టీకి అభ్యర్థి లేరన్నారు. కామారెడ్డి మాదిరిగా చేవెళ్లకు ఇంచార్జీగా సీఎం రేవంత్‌రెడ్డి పరాభావం తప్పదన్నారు. ప్రస్తుత ఎంపీ రంజిత్‌రెడ్డి చుట్టుపక్కాల భూములు కొన్నారు తప్ప అభివృద్ధి చేసింది ఏమిలేదన్నారు. ఆరు గ్యారంటిలకు దిక్కే లేదన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడగొట్టిన బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో 17ఎంపీ స్థానాలు గెలవడం సాధ్యమన్నారు. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... బీజేపీ సిద్ధాంతం జాతీయవాధమని అన్నారు. ప్రపంచ దేశాలు ఇండియా వైపు చూస్తున్నాయని, ఇతర దేశాల ప్రధానులు మోడీ భుజంపై చేయి వేసే స్థాయికి తీసుకొచ్చారని, మోడీ పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి ప్రధాని మోడీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ్మ, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, మాణిక్యరెడ్డి తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**–సీఐటీయూ రంగారెడ్డి సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 21) :పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ రంగారెడ్డి సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం చేవెళ్లలో విలేకర్లతో మాట్లాడుతూ.... పంచాయతీ కార్మికులకు గత 3నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, పంచాయతీ కార్మికులకు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కుటుంబ పోషణ, నిత్యావసర సరుకులు, పిల్లల స్కూల్ ఫీజులు, కుటుంబ నిర్వాహణ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వలనే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయిందని,అదేబాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడవడం సరికాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, లేదంటే విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎన్ఐఆర్‌డి అధికారులు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21): మండల పరిధిలోని ముచ్చర్ల, దాసర్లపల్లి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎన్ఐఆర్డీ అధికారులు పరిశీలించారు. ఎన్ ఐ ఆర్ డి రాజేంద్రనగర్ లో మూడు రోజులపాటు శిక్షణ పొందుతున్న అధికారులు శిక్షణలో భాగంగా ఎంజీఎం ఆర్ఇజీఎస్ పథకంలో జరుగుతున్న ఫాం ఫండ్ ను పరిశీలించి కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి పథకం ఏ విధంగా అమలవుతుందో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు చేసినటువంటి పనులను పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక,కిచెన్ షెడ్ పనులు పరిశీలించారు. దాసర్లపల్లి గ్రామంలో మహిళా డ్వాక్రా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి జీవనోపాధి అభివృద్ధి కొరకు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఏ అడిషనల్ పిడి సుభాషిణి, ఏపీడి సక్రియ, ఎంపీడీవో సరిత, ముచ్చర్ల, దాసర్లపల్లి ఎంపీటీసీలు బక్క మల్లేష్ తాండ్ర ఇందిర దేవేందర్, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఏపీఓ రవీందర్ రెడ్డి, ఏపీఎం కవిత, ఈసీలు సుగుణ, శ్వేత, టిఏలు రవికుమార్, గోవర్దన్, గోపాల్, తిరుపతి రాజు, బాల్ రెడ్డి ,శోభారాణి, పంచాయతీ ఇంద్రసేనారెడ్డి సాయి లక్ష్మి, ఎన్ఐఆర్డీ శిక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ అవినీతి సొమ్మును కక్కిస్తాం - హరీష్‌రావు వ్యాఖ్యాలపై కాంగ్రెస్ నేతల మండిపాటు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21) : గత పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడించిన కేసీఆర్ కుటుంబ అవినీతి సొమ్మును కక్కిస్తామని కాంగ్రెస్ నేతలు అన్నారు. షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు బాబర్‌ఖాన్, పి.రఘు, చెంది తిరుపతిరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీనునాయక్‌లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు వ్యాఖ్యాలను ఖండించి మాట్లాడారు. ఎమ్మెల్యే హరీష్‌రావు కనీస ఇంగిత జ్ఞానంలేకుండా మాట్లాడుతున్నారని, కాళేశ్వరం అవినీతిలో ముందు జైలుకు వెళ్లేది హరీష్‌రావు అన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. కార్యకర్తలకు కష్టం వస్తే గంటలో షాద్‌నగర్‌లో ఉంటానని హరీష్‌రావు ప్రగల్భాలు పలుకుతున్నారని, గంటలో వచ్చి ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పిన కేసీఆర్ తానే కుర్చీలో కూర్చున్నాడని, తెలంగాణ సమాజం తగిన బుద్ధి చెప్పినప్పట్టికీ కేసీఆర్ కుటుంబ సభ్యులకు సిగ్గురాలేదన్నారు. రైతు ఋణమాఫీ చేయలేదని, రైతుబంధు పేరిట ఉన్న నిధులను కాంట్రాక్టర్లకు దారి మళ్లించారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పిన కేసీఆర్ ఎందుకు వాటిని అమలు చేయలేకపోయారో చెప్పాలన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మరింత వ్యతిరేక ఏర్పడడం ఖాయమని హెచ్చరించారు.

## స్థాయి మరిచి మాట్లాడడం సిగ్గుచేటు

**– కాంగ్రెస్ యువ నాయకుడు లింగారెడ్డిగూడ అశోక్**



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21): బీఆర్ఎస్ నాయకుడు రాజావరప్రసాద్ తన స్థాయి మరిచి సీఎం రేవంత్‌రెడ్డిపై వ్యాఖ్యాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ యువ నాయకుడు లింగా రెడ్డిగూడ అశోక్ అన్నారు. రాజావరప్రసాద్ తన నోటికి హద్దు అదుపు లేకుండా మాట్లా డుతున్నాడని, సీఎం స్థాయి వ్యక్తిని విమర్శించే అర్హత రాజావరప్రసాద్‌కు లేదనే విషయం గుర్తించు కోవా లన్నారు. మైకు దొరికిందని, ఎవరిమీద పడితే వాళ్లమీద పడి దండయాత్ర చేస్తామని చెబితే కుదరదని, మీడియాతోనే రాజకీయాల్లో ఎదిగిన రాజావరప్రసాద్‌కు మీడియాను విమర్శించే నైతిక అర్హత ఉందా? అని ప్రశ్నించారు. సామాన్య కార్యకర్తగా పనికిరాని రాజావరప్రసాద్‌ను ఉద్యమ సమయం నుంచి మీడియా మోసుకోస్తుందని, అలాంటి మీడియాను విమర్శించేస్థాయికి ఎదిగాడంటేనే ఆయన రాజకీయ పరిజ్ఞానం ఏపాటిదో తెలిసిందన్నారు. తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో ప్రజలతోపాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## బిజెపి రాష్ట్ర ఎస్సీమోర్చా కోశాధికారిగా బచ్చిగళ్ళ రమేష్ నియామకం



తుర్కయంజాలు, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 21): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాలు మున్సిపాలిటికి చెందిన బచ్చిగళ్ళ రమేష్ ను బిజెపి రాష్ట్ర ఎస్సిమోర్చా కోశాధికారిగా నియమిస్తూ బిజెపి రాష్ట్ర ఎస్సిమోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గతంలో రెండు పర్యాయాలు రంగారెడ్డి జిల్లా ఎస్సిమోర్చా అధ్యక్షునిగా సేవాలందించడంతో తన సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర ఎస్సిమోర్చా కోశాధికారిగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.తనకిచ్చిన భాద్యను పూర్తి స్థాయిలో సమర్ధవంతంగా నిర్వహిస్తానన్నారు .తనపై నమ్మకంతో రాష్ట్ర నాయకత్వం ఉన్నత బాధ్యత ఇచ్చినందుకు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగవురం కిషన్ రెడ్డి కి, ఎస్సిమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ కు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృూఎతి కి,రాష్ట్ర క్రమశిక్షణ క్షమిటి సభ్యులు బోసుపల్లి ప్రతాప్ కు ,బిజెపి రంగారెడ్డి జిల్లా రథసారథి బొక్క నర్సింహా రెడ్డి కి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## జ్యోతిర్లింగాల మహాపడిపూజ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 21 ) : మండల పరిధిలోని బైరమ్‌పల్లి గ్రామంలో బుదవారం గురుస్వామి కమ్మరి భూపాలచారి ఆద్వర్యంలో జ్యోతిర్లింగాల మహపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శివస్వాముల మహపడిపూజ కార్యక్రమానికి వివిద గ్రామాల శివస్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుస్వామి భూపాలచారి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని తెలిపారు. గ్రామంలో శివనామ స్వరంతో మారుమ్రోగింది. శివభక్తులు భకి శ్రద్దలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలోగురుస్వాములు యదాయ్య,నర్సింహులు, హన్మంత్‌రెడ్డి, రామకృష్ణ, బుగ్గయ్య, బాల్‌రాజ్, సత్యనారాయణ, రవి, చిన్నయ్య, రామయ్య, వివిద గ్రామాల శివస్వాములు, గ్రామస్తులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ - సీలింగ్ భూములన్నింటికీ గూగుల్ మ్యాప్ తయారు చేయాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములన్నింటినీ గుర్తించి గూగుల్ మ్యాప్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ గౌతం సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో ఆర్డీవోలు, ఎమ్మార్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో ఉన్న సీలింగ్ భూములు అన్నింటిని ధరణిలో క్రయవిక్రయాలు జరగకుండా చూడాలన్నారు. కోర్టు కేసులు పెండింగ్ లో ఉన్నా వాటిని కౌంటర్ ఫైల్ చేయమని తహశీల్దార్లకు ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ ల్యాండ్ లను కాపాడవలసిందిగా కలెక్టర్ కోరారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల యొక్క గూగుల్ మ్యాప్ ను తయారు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఓ ఆర్ ఆర్ చుట్టూ ఇండస్ట్రియల్ పార్కు స్థాపించడానికి గవర్నమెంట్ పార్సిల్ గుర్తించమన్నారు. మండల పరిధిలోని పెండింగ్ లో ఉన్న టీఎస్ బి పాస్ దరఖాస్తులను పరిశీలించి పంపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్డీవో శ్యాంప్రకాష్, మండల తహశీల్దార్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

***మొదటిపేజీ తరువాయి...*** బుధవారం రోజున వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ హాల్లో ఎంపీ లాడ్స్ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో (సిడిపి , ఎంపీ, ఎస్ డి ఎఫ్, సి బి ఎఫ్) చేపట్టిన పనుల పురోగతి పై జిల్లా ప్రణాళికా అధికారి మోహన్ రావు,తో కలిసి సమీక్ష సమావేశం నిర్వ హించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఎక్కడ కూడా పనులు పెండింగ్ లో ఉండకుండా చూడాలని కలెక్టర్ అన్నారు . ఆయా శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా నియోజకవర్గ అభివృద్ధి నిధులు (కాన్సిట్యూషన్సీ డెవలప్మెంట్ ఫండ్స్ ?సీడీఎఫ్) పార్లమెంట్ ప్రాంత అభివృద్ధి నిధులు (మెంబెర్ అఫ్ పార్లమెంట్ లోకల్ ఏరియా డెవలప్మెంట్ ? ఎంపీ ల్యాడ్స్) క్రుషియల్ బ్యాలెన్స్ ఫండ్ (సీబీఎఫ్), ప్రత్యేక అభివృద్ధి నిధులు (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ? ఎస్డీఎఫ్)కు సంబంధించి జిల్లాలోని రహదారులు భవనాలు, పంచాయతీరాజ్, అటవీ శాఖ , జిల్లా అభివృద్ధి నిధులు, డీడబ్ల్యువో, డీఆర్డీఏ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయగలరని సూచించారు. ఎంపి ల్యాడ్స్ నియోజక వర్గ అభివృద్ధి నిధులతో చేపట్టి అసంపూర్తిగా ఉన్న పనులను ఈ నెల చివరినాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు అధికారులతో అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా పనుల పురోగతిని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. టెండర్ ప్రక్రియలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.ఇప్పటి వరకు నియోజకవర్గ అభివృద్ధి నిధులతో చేపట్టిన పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయని పెండింగ్ లో ఎన్ని ఉన్నాయని రద్దు చేసినవి ఎన్ని తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. పనులు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా ఎన్ని పనులు ఏఏ స్థాయిలో పెండింగ్ లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు . పూర్తిగా క్యాన్సల్ అయినవి ఎన్ని అనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకునే దిశగా అధికారులు కృషి చేయాని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులకు సంబంధించిన యూటిలైజషన్ సర్టిఫికెట్ లను సిపిఓకు పంపాలని అన్నారు. తదుపరి సమావేశానికి అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ పనుల పర్యవేక్షణ



కీసర,మేజర్‌న్యూస్ః నాగారం మున్సిపాలిటీ పరిధిలోనీ వేంకటాద్రి కాలనీ మరియు ఎస్వి నగర్ కాలనీలలో నిర్మాణం అవుతున్న మంచి నీటి ట్యాంక్‌లకు మెయిన్ పైప్ లైన్ పనులను కుషాయిగూడ ట్రాఫిక్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి మరియు నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డిలు పర్యవేక్షించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, జల మండలి అధికారులు నాగరాజు, సతీష్ , పెద్దిరాజు కాలనీ వాసులు ప్రభాకర్ రెడ్డి, పంజలా నర్సింహా గౌడ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై బిజెపి జెండా ఎగురవేస్తాం

***మొదటిపేజీ తరువాయి...*** చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కమలం వికశించేందు ప్రతి కార్యకర్త ఒక సైనికునిలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సబ్ కా సాథ్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ అనే నినాదంతో ముందుకు వెళ్ళాలని సూచించారు. ప్రజల సంక్షేమమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని అన్నారు. కామారెడ్డి లో గెలవని సిఎం రేవంత్ రెడ్డి చేవెళ్ల, మహబూబ్ నగర్ స్థానాల ఇంచార్జ్ తీసుకుని గెలిపించగలడా అని ఆయన ప్రశ్నించారు. మాజీ ఎంపి కొండావిశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలకు ఆర్థిక మోక్షం లభించక సిఎం అవస్థపడుతున్నారని ఎద్దేవా చేశారు. తాజా మాజీ సిఎం కేసిఆర్ ఢిల్లీ దోస్తీ కొరకు చేసే ప్రయత్నాలన్నీ విఫలమవుతున్నాయన్నారు. నియంతృత్వ కుటుంబ పాలనకు చరమగీతం పాడినా బుద్ధి రావడంలేదని ఆయన మండిపడ్డారు. బిజెపితో బిఆర్ఎస్ పెట్టుకుంటామని కేసీఆర్ తహతహలాడడం విడ్డూరమన్నారు. రాజరాజేశ్వరి క్లస్టర్ ఇంచార్జ్ రాణిరుద్రమ మాట్లాడుతూ ప్రచికార్యకర్త తమ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ప్రజలతో అనునిత్యం అనుబంధం పెంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోటిగారి శివరాజ్, సదానంద్ రెడ్డి, కెపిరాజు, విజయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది

★ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః పేదింటి ఆడపిల్లకుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులపంపిణీ కి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు.ముఖ్యంగా పేదింటి ఆడ పిల్లలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మురళీధర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడుభీం రెడ్డి,ఎంపీపీ సత్య హరిచంద్ర,జడ్పిటిసి రాందాస్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ టు అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు,గోపాల్,పిఎసిఎస్ చైర్మన్ మొగులయ్య ,బ్లాక్ టూ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటిసి ఆనందం,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్,రాంరెడ్డి, గోపాల్, రాజు, వెంకటయ్య గారు,కృష్ణ, రాములు, గోవర్ధన్ రెడ్డి, మురళి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో కొడంగల్ బీసీ బాలుర వసతి గృహం



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21): కొడంగల్ బీసీ బాలుర వసతి గృహం శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. భవనం పైకప్పు పెచ్చులూడి కింద పడుతుండటంతో రాత్రి సమయంలో భయాందోళనకు గురవుతున్నామని వాపోతున్నారు. అధికారులు పలుమార్లు వసతి గృహన్ని పరిశీలించినా..మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శిథిలావస్థలో ఉన్న వసతి గృహనికి మరమ్మతులు చేయించాలని విద్యార్థులు కోరుతున్నారు.

# పేద రోగులకు సిఎంఆర్ఎఫ్/ఎల్ఓసీ ఒక వరం : కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర,మేజర్‌న్యూస్ః నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు ఎస్వి నగర్ కాలనీకి చెందిన ఓ కుటుంబానికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఆదుకున్నారు. ఎస్వీనగర్ కాలనిలో నివసించే కొక్కొండ ఆగి రెడ్డి వెరికోస్ వేన్స్ అనే వ్యాదితో కొంతకాలంగా బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈమేరకు ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించిన స్థానిక కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 90వేల రూపాయల లేఖను నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి చేతుల మీదుగా బాధితుని కుటుంబ సభ్యులకు బుధవారం అందజేపించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ఎందరో రోగులకు ముఖ్యమంత్రి సహాయ నీది ఒక వరమని అన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నాం

★ సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లాఉపాధ్యక్షుడు భీంరెడ్డి



కుల్కచర్ల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృతనిత్యంతో ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు.మండల కేంద్రంలో ని వీరాంజనేయ దేవాలయానికి వెళ్లే రోడ్డుకుఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి5 లక్షలసిసి రోడ్ ప్రారంభించారు. గ్రామాలలో నిధుల కేటాయింపు చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడుభీం రెడ్డి,ఎంపీపీ సత్య హరిచంద్ర, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ టు అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు,గోపాల్,పిఎసిఎస్ చైర్మన్ మొగులయ్య,బ్లాక్ టూ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటిసి ఆనందం,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్,రాంరెడ్డి,గోపాల్,రాజు, వెంకటయ్య గారు,కృష్ణ, రాములు, గోవర్ధన్ రెడ్డి, మురళి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తాం

★ ఎస్ఐ అవినాష్ రెడ్డి



కుల్కచర్ల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అవినాష్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ బుధవారం నాడు నమ్మదగిన సమాచారం మేరకు బోం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దండు వెంకటేష్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పోలీస్ రివిని తనిఖీలు చేస్తూ ఇలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు చూపించినందుకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక ట్రాక్టర్ (టిఎస్34టిబి1228)ను తరలిస్తుండగా పోలీస్ స్టేషన్ కి తెచ్చి ట్రాక్టర్ సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.















# శివ నామస్మరణతో... మార్మోగిన లిబ్‌డమ్ విల్లాస్

- వైభవంగా కొనసాగిన రాజరాజేశ్వర ప్రతిష్ఠాపన మహోత్సవం
- అన్నీ తానై పనులు నిర్వహించిన మాధవరెడ్డి అండ్ కో
- చేతనైన సాయంతో అండగా నిలిచిన చిన్నా, పెద్దలు
- మూడు రోజుల పాటు కొనసాగిన కార్యక్రమాలు
- హాజరైన పలువురు రాజకీయ ప్రముఖులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21) : సంకల్పం బలంగా ఉంటే... సాధించలేనిది ఏదీ ఉండదనే నానుడి తీరున... లిబ్‌డమ్ విల్లాస్‌లో రాజరాజేశ్వర స్వామి ప్రతిమ ప్రతిష్ఠాపన చేయాలని ఏ శుభ మూహూర్తాన సంకల్పం చేశారో మన మాధవరెడ్డి... ఎవ్వరికీ తెలియదు కానీ... తానే రూపకల్పన చేసిన లిబ్‌డమ్ సొసైటీలో శ్రీ దేవాలయం నిర్మాణం ప్రారంభం మొదలు ఏ అరమరికలు లేకుండా ప్రాణప్రతిష్ఠ వరకు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఆలయ నిర్మాణమే కాదు... అందులో కొలువుదీరిన ఆ పరమ పావనుడైన రాజరాజేశ్వరి సమేత పరమశివుడి మూర్తుల ప్రతిష్ఠాపన కార్యక్రమం మూడు రోజుల పాటు విజయవంతంగా జరిగింది. రాముడికి హనుమంతుడి మాధిరి... మాధవరెడ్డికి అన్నివేళల్లో ఆసరాగా నిలిచిన వినోద్ అండ్ కోతో పాటు లిబ్‌డమ్ విల్లాస్‌లోని అందరి సహకారంతో ఒక్కో అడుగు ముందుకేసిన మాధవరెడ్డి చిన్నా, పెద్దల సహకారం తీసుకొని అనతి కాలంలోనే దేవాలయ నిర్మాణం పూర్తిచేసి ఫిబ్రవరి 17, 18, 19 తేదీలలో ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా జరిపించారు.

**మూడు రోజులు – వైవిధ్యమైన కార్యక్రమాలు**

రాజరాజేశ్వర ప్రతిమ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగిన మూడు రోజులు లిబ్‌డమ్ విల్లాస్‌లో శివనామస్మరణ మారుమ్రోగింది. ఇక్కడి ఆవాసాలలో ఉండే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఈ మహత్తరమైన కార్యక్రమానికి హాజరై... కన్నుల పండువగా కొనసాగిన దైవ కార్యంలో భాగస్వాములయ్యారు. దైవ కార్యంలో తాముసైతం అన్నట్లు చిన్నారి బాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళామణుల నృత్య ప్రదర్శనలు ఈ ప్రాణప్రతిష్ట కార్యక్రమాలకు ప్రత్యేక శోభను సంతరించిపెట్టాయి. వేధమూర్తులైన సర్వశ్రీ శివరామశర్మ, చంద్రశేఖర శర్మతో పాటు స్థానిక పురోహితులైన ప్రసాదరావు విద్వత్ భక్తుల మనోభావాలను దోచుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీ రామయ్య, శ్రీనివాస మూర్తి తదితర బ్రాహ్మలకు అందించిన సహాయసహకారాలు అమోఘం.

**భక్తులకు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి ఆశీర్వాదాలు**

అత్యంత వైభవంగా జరిగిన ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మూలాధారంగా నిలిచిన శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి, శ్రీశ్రీశ్రీ విద్యారణ్య సరస్వతి స్వామి వార్ల ప్రసంగం భక్తుల మనసును దోచుకుంది.

**స్వామివారి సేవలో ప్రజాప్రతినిధులు**

లిబ్‌డ మ్ విల్లాస్‌లో మూడురోజుల పాటు కొనసాగిన రాజరాజేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి స్థానిక ఎంపీ రంజిత్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, వికారాబాద్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సునితా మహేందర్‌రెడ్డి, చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ తదితరులు పాల్గొని స్వామి వారి సేవకు పాత్రులయ్యారు. ఇలా విచ్చేసిన ప్రతి ప్రతినిధికి శ్రీ మాధవరెడ్డి గారు, శ్రీ విద్యాసాగర్, శ్రీ కృష్ణమోహన్ శ్రీవిక్రమ్, శ్రీ సత్యనారాయణ, శ్రీ ప్రభాకర్, శ్రీ దేవేందర్ రెడ్డి గారు వారి కుమారులకు ఇతర కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**శిల్పులకు ప్రత్యేక అభినందనలు**

దేవాలయాన్ని అందంగా నిర్మించిన శిల్పులకు భజన కార్యక్రమాలు నిర్వహించిన తోటి సీనియర్ సిటిజన్స్‌కు, డా.దిలీప్ గారికి, శ్రీ శివప్రసాద్ గారికి కమిటీ తరపున మాధవరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



# వీధి కుక్కల బెడదకు శాశ్వత విముక్తి

## పీర్జాదిగూడ నగర పాలక సంస్థ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి




మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః వీధి కుక్కల బెడదకు శాశ్వత విముక్తి జంతు జనన నియంత్రణ, వీధి కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు ఇచ్చే బ్లూక్రాస్ సంస్థతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఓయూ) అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు బుధవారం నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కమిషనర్ త్రిశేశ్వర్ రావులు తెలిపారు. బ్లూ క్రాస్ సంస్థ ప్రతినిధి కుమారికి అవగాహన ఒప్పంద పత్రాలను అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వీధి కుక్కల బెడదకు శాశ్వత విముక్తి కల్పించేందుకు విస్తృతమైన ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు అయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గతంలో ఏబీసీ (ఎనిమల్ బర్త్ కంట్రోల్) నందు 50% వీధి కుక్కలకు ఆపరేషన్లు జరిగాయని మిగిలిన వాటికి కూడా పూర్తి చేయాలని, అలాగే ఆపరేషన్లు చేసిన కుక్కలకు ఖచ్చితంగా రేడియం ట్యాగ్ వేయాలని సూచించారు. ఇతర ప్రాంతాలు, మున్సిపాలిటీల నుంచి అక్రమంగా డంప్ అవుతున్న కుక్కలపై నిఘా పెంచాలని, అధికారులు ఒక నిర్దిష్ట ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని ఆ ప్రాంతంలోని మొత్తం కుక్కలకు ఆపరేషన్లు చేసిన తరువాత మరో ప్రాంతంలోని కుక్కలకు ఆపరేషన్లు చేయాలని మేయర్ సూచించారు. కుక్క కాటుకు గురైన వెంటనే చికిత్స అందించేలా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక చికిత్స ఆలయం, బస్తీ దవాఖానలలో యాంటీ రేబీస్ టీకాలు కూడా అందుబాటులో ఉన్నాయని మేయర్ తెలిపారు.

బ్లూ క్రాస్ ప్రతినిది కుమారి మాట్లాడుతూ.... యాంటీ రేబీస్ టీకాలు, కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ద్వారా కుక్కల సంఖ్యను తగ్గించడమే సంస్థ ప్రధాన ఉద్దేశమన్నారు. మొదటి రోజు 16వ డివిజన్ లోని గణేష్ నగర్ నందు కుక్కలను పట్టే కార్యక్రమాన్ని చేపట్టామని త్వరలో నగరం మొత్తం ప్రత్యేక డ్రైవ్ లను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బండి సతీష్ గౌడ్, మేనేజర్ జ్యోతి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నిష్పక్షపాతంగా పని చేయాలి

**- ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పని చేయాలి - మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం లోటీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః జర్నలిస్టులు నిష్పక్షపాతంగా పనిచేస్తూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే వారే నిజమైన జర్నలిస్టులని, ప్రజా సమస్యల పై జర్నలిస్టులు తమ వంతు పాత్రను పోషించాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో రూపొందించిన 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. ప్రస్తుతం మీడియా పరిస్థితులు మారాయని మారిన పరిస్థితులను ఉపయోగించి జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యతను నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నియోజకవర్గంలో తీసుకుంటానని అన్నారు. అదే విదంగా నియోజకవర్గంలోని కార్పొరేషన్లు, మండల కేంద్రాలలో శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని వజ్రేష్ యాదవ్ హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే - ఐజేయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డమీది బాల్ రాజు గౌడ్, డీ.వెంకట్ రాంరెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్,సీపీఎం మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్, కార్పొరేటర్లు ఎంపల్ల అనంత్ రెడ్డి,కొత్త చందర్ గౌడ్, రాసాల వెంకటేష్ యాదవ్,బింగి జంగయ్య యాదవ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, సుమన్ నాయక్,కో అప్షన్ సభ్యులు బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్, పులకండ్ల జంగారెడ్డి,ఎంసీపీఐ నాయకులు మూడి మార్టిన్, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు దుర్గా, ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారు వీఎస్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మూడోసారి ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరచండి

**బిజెపి విజయ సంకల్ప యాత్రలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి**




పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం పురోగతి సాధిస్తుందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీ నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రలో భాగంగా రాకంచెర్ల నుండి మన్నెగూడ వరకు యాత్ర లో రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి తో కలిసి విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రధాని మోడీని మూడోసారి ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, మల్లేశం పటేల్ బిజెపి మండల అధ్యక్షులు జాజుల అనిల్, ఉపాధ్యక్షులు రాఘవేందర్, జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు, బీజేవైఎం పరిగి అసెంబ్లీ కన్వీనర్ రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్, వెంకటయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషనల్ హబ్ స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర చీఫ్ సెక్రటరీ



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21): కొడంగల్ మండలంలోని పాత కొడంగల్‌లో చేపట్టనున్న ఎడ్యూకేషనల్ హబ్ స్థలాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమార్ పరిశీలించారు. వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కుంచారం వెంకట్‌రెడ్డి, తాండూర్ ఆర్‌డీవో శ్రీనివాస్, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. స్థల పరిశీలనతో ఎడ్యూకేషనల్ హబ్ కోసం ప్రతిపాదించిన స్థల మ్యాప్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## బొంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21)ః దోమ మండల పరిధిలో ని బొంపల్లి గ్రామంలో సీసీ రోడ్డుకు సంబందించిన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు అంతిరెడ్డి, ముద్దం బాల్ రాజ్, కోళ్ల హన్మయ్య బోయిని వెంకటయ్య, ముద్ధం నర్సిములు, రోడ్డు పనులు చేపట్టిన, సయ్యద్ పల్లి బషీర్, గుడిసె రాము కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కేరాఫ్ మణికొండ...

-మాటిగేజ్ మరియు టిడిఆర్‌లో అవకతవకలు.. -మాజీ టిపిఓ ఇచ్చిన పర్మిషన్లు రద్దు చేయాలని డిమాండ్ -మణికొండ మున్సిపల్‌లో గత టిపిఓ పాపాల చిట్టా...









మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః మణికొండ మున్సిపల్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. మూడు వందల గజాల స్థలంలో నాలుగు ఫ్లోర్లు నిర్మాణాలు చేస్తూ బిల్డర్స్ నకిలీ టిడిఆర్‌లతో హాల్‌చల్ చేస్తున్నారు. మణికొండ మున్సిపల్‌లోని గత రెండు సంవత్సరాలుగా ఉన్న పర్మిషన్లు ఉన్నత స్థాయి అధికారులు పరిశీలించి రద్దు చేయాలని స్థానికులు కోరుతున్నారు. విచ్చల విడిగా నియమ నిబంధనలు గాలికి వదిలేసి పర్మిషన్ ఇచ్చిన అధికారిపై చర్యలు తీసుకొవాలని, భారీ ఎత్తున వసూళ్లు చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాస్థాయి అధికారులకు పిర్యాదు ఇచ్చిన మౌనం ఎందుకు వహిస్తున్నారని అతని పర్మిషన్లు పరిశీలించి చర్యలు తీసుకొవాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న టిపిఓ గత టిపిఓకి మద్దతుగా నకిలీ పర్మిషన్లు తీయకుండా వాటిపై వీరి ప్రేమ ఎందుకో అర్థం కావడం లేదు అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా గత టౌన్ ప్లానింగ్ అధికారి ఇచ్చిన పర్మిషన్లపై ఉన్నతాధికారులు పరిశీలించి కఠిన చర్యలు తీసుకొవాలని అన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ని కలిసిన బషీర్



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః మణికొండ మున్సిపల్‌లోని పాషా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ది రైసింగ్ సన్ హై స్కూల్‌ను ప్రారంభించినందుకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ని గండిపేట మైనార్టీ ప్రసిడెంట మహమ్మద్ బషీర్ తో కలసి స్కూల్ ఫౌండర్ ఖాన్ అబ్దుల్ కాలిక్ మరియు ప్రిన్సిపల్ హజిరా ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞత లు తెలిపారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు

-జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 21) ఃజిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చేవెళ్ల, ఎన్కేపల్లి చౌరస్తాలోని పలు పర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టార్లు, ఈ పాస్ యాంత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు(యూరియా, డీఏపీ, కాంప్లెక్స్)అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరువుల అమ్మకాలు జరపాలని డీలర్లకు సూచించారు. రైతులకు సరిపడా ఎరువులు ఎప్పటికప్పుడు దుకాణాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించి ఎరువులు అమ్మాలని సూచించారు. ఎక్కువ ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి తులసి, డీలర్లు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులకు ప్రతిఒక్కరు బాసటగా నిలువాలి

- ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా కార్యదర్శి పాత్లావత్ లచ్చిరాంనాయక్




కద్దాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21): దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపి వారికి బాసటగా నిలిచేందుకు పాలక ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు విరివిగా ముందుకు రావాలని కర్కల్‌పహాడ్ ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాత్లావత్ లచ్చిరాంనాయక్ అన్నారు. కద్తాల్ మండలం వాసుదేవ్‌పూర్ గ్రామానికి చెందిన పాత్లావత్ కృష్ణ అనే వ్యక్తి గతరెండేళ్ళ కిందట రోడ్డుప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై రెండు కాళ్ళు విరిగాయి. శాశ్వత అంగవైకల్యం పొందిన కృష్ణకు స్థానిక నాయకులు కె. రాజేందర్‌నాయక్ అండగా నిలిచి ప్రభుత్వం ద్వారా 68శాతం వికల్వంతో సదరం ధృవీకరణ పత్రంతో పాటు ఆర్టీసి అధికారులను సంప్రదించి ఉచిత బస్ పాస్ ఇప్పించేలా కృషిచేశారు. ఈ మేరకు బుధవారం వాసుదేవ్‌పూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్ హాజరై రాజేందర్‌నాయక్ , స్థానిక నాయకులతో కలిసి దివ్యాంగుడైన కృష్ణకు సదరం ధృవీకరణ పత్రం, ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన మునావత్ రాజ్‌కుమార్ కృష్ణ కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు లచ్చిరాంనాయక్ మాట్లాడుతూ ప్రమాదంలో కాళ్ళను కోల్పోయి దిక్కుతోచనిస్థితిలో ఉన్న కృష్ణకు అన్నివిధాలుగా అండగా నిలిచిన కె. రాజేందర్‌నాయక్‌ను, ఆర్థిక సహాయం అందజేసిన ఎం. రాజ్‌కుమార్‌లను అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆపదలో ఉన్నవారికి సహాయసహకారాలు అందించడంలో యువత ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలుగుదినపత్రిక పాత్రికేయులు పాత్లావత్ లక్ష్మణ్‌నాయక్, గ్రామ నాయకులు ఎర్ర రామకృష్ణ, సుమన్ నాయక్, అరుణ్ కుమార్, చంద్ర శేఖర్, బిచ్య నాయక్, పవన్ నాయక్, మోహన్, హరికిషన్, శ్రీను, నాను నాయక్, గ్రామస్థులు పాల్గోన్నారు.

# ఓపెన్ జిమ్‌కు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ భిక్షపతి చారి

బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 21); మీర్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ ప్రగతి హిల్స్ కమ్యూనిటీ హాలులో 10 లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి ప్రగతి హీల్స్ కమ్యూనిటీ హాల్లో 10 లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పసునూరి బిక్షపతి చారి మాట్లాడుతూ... తన వార్డు అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని గత ప్రభుత్వం నుండి సరియైన సహాయ సహకారాలు అందకపోవడంవల్ల ప్రస్తుత ప్రభుత్వం ఇప్పుడే అధికారం చేపట్టడం తో అభివృద్ధి కుంటు పడిందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధిక స్థానాలు సాధిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తాను గెలిచిన నాలుగు సంవత్సరాలు ప్రగతి కమ్యూనిటీ హాల్ ఆ కమ్యూనిటీ హాల్ ఏపరిస్థితి ఈ విధంగా ఉందో కాలనీవాసులందరికీ తెలుసు ఇక్కడ ఇప్పుడు ఏ పని చేసినా ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాల్సిని సూచించారు. కాలనీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఓపెన్ జిమ్ కమ్యూనిటీ హాల్ లో



ఏర్పాటు చేసినందుకు కాలనివాసుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్లేష్ రాజ్ భాస్కర్, కృష్ణ, రాము, ధనరాజ్, రామకృష్ణ, గోపాల్, భాస్కరాచారి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ ఇక్కడ ఏ సమస్య వచ్చినా వారు నెరవేర్చడానికి ముందు ఉంటారని తెలిపారు. కాంట్రాక్టర్ కు త్వరగా ఈ జిమ్ ఏర్పాటు చేయాలని పని నాణ్యతలో రాజీ పడవద్దు అని సూచించారు.

# వార్డు 8లో కమిషనర్ పరిశీలన..



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమర్‌ని మంగళవారం 8వ వార్డు చుట్టు పక్కల ఉన్న ప్రజా సమస్యలను చర్చించడంతో బుధ వారం మున్సిపల్ డివిజన్ అధికారి దివ్యజ్యోతి, అసిస్టెంట్ అధికారి మౌనిక, శానిటేషన్ ఇంజనీర్ సంపత్‌లతో కలిసి మున్సిపల్ 8 వార్డు కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్‌తో కలిసి పర్యటన చేశారు. ఈ సందర్భంగా నెక్నాంపూర్ చెరువులో ఉన్న గుర్రపు డెక్కని తీసివేయడం గురించి మెయింటన్ చేస్తున్న వారిపి పిలిపించి పనులను పూర్తి చేయాలని తెలపారు. మూడు సంవత్సరాల క్రితం శాంక్షన్ అయిన వెయ్యని రహదారుల వివరాలు చెప్పగా అట్టి కాంట్రాక్టర్స్‌కి వార్నింగ్ లెటర్ పంపిస్తానని చెప్పడం జరిగింది.

# బిజెపి విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

## - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్ - మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి ల సంయుక్త పిలుపు -ఈ నెల 23న మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోకి ప్రవేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21): మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం లో బిజెపి చేపట్టనున్న విజయ సంకల్ప బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి టి. వీరేందర్ గౌడ్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఓల్డ్ బోయినపల్లి లోని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ కె. ఆర్. శ్రీనివాస్ లతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీని మూడవ సారి గెలిపించుకునేందుకు గట్టిగా కృషి చేయాలని కోరారు. ఈ విజయ సంకల్ప బస్సు యాత్ర ద్వారా కోటి మంది కుటుంబాలను కలువాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ బస్సు యాత్ర ఫిబ్రవరి 23 న యాదాద్రి - బోనగిరి జిల్లా నుంచి మల్కాజిగిరి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని వీరేందర్ గౌడ్ వెల్లడిస్తూ, ఇది ఎల్బీనగర్, ఉప్పల్, మల్కాజిగిరి, మేడ్చల్, కుతుబుల్లాపూర్, కూకట్పల్లి, సనత్ నగర్ నియోజక వర్గాల గుండా కంటోన్మెంట్ నియోజక వర్గం లోకి ప్రవేశిస్తుందన్నారు. ఇందులో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనేందుకు సిద్ధమౌతున్నారన్నారు. మోడీ ప్రధాన మంత్రి పదవి చేపట్టిన తర్వాత దేశం దశ దిశ మారిపొందని వీరేందర్ గౌడ్ అభివర్ణించారు. అలాగే,దేశ ప్రధాని మోడీ ప్రపంచలోనే పవర్ ఫుల్ నాయకునిగా మారి పోయార న్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని గెలిపించుకుని, కేంద్రానికి బహుమతిగా ఇస్తామన్న ప్రతిన భూనాలని ఆయన పార్టీ క్యాడర్ కు సూచించారు. గడచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసిందనీ, అలాగే, కాంగ్రెస్ ఆరు పథకాలు ప్రవేశపెట్టి, నిధులు లేక కేంద్ర ప్రభుత్వం చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నదని దుయ్యబట్టారు. అదేవిధంగా, ఈ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ - బిజెపి ల మధ్య ఎన్నికల పొత్తు ఉంటుందని జరుగుతున్న ప్రచారాన్ని కూడా వీరేందర్ గౌడ్ కొట్టిపడేశారు. 400 సీట్ల గెలుపు లక్ష్యంగా విజయ సంకల్ప యాత్ర ... పన్నాల హరీష్ రెడ్డి: బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి మాట్లాడుతూ, బిజెపి ఈ సారి 400ల ఎం.పి సీట్లు గెలిపించుకునే లక్ష్యం తో విజయ సంకల్ప బస్సు యాత్రను నిర్వహిస్తున్నద న్నారు. అందుకు అనుగుణంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కృషి చేయాలని కోరారు. మల్కాజి గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ ఒక్కఅసెంబ్లీ సీటును కూడా గెలుచుకోలేదని గేలి చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు రేవంత్ రెడ్డికి రాజకీయ జీవితాన్ని ఇస్తే ఆయన నియోజక వర్గానికి చేసింది ఏమి లేదని దెప్పి పొడిచారు. ప్రశ్నించే గొంతుకను గెలిపిస్తే ఆ గొంతుక ఎప్పుడూ మల్కాజిగిరి ప్రజల సమస్యలపై ప్రశ్నించనే లేదన్నారు. మల్కాజిగిరిని రేవంత్ రెడ్డి ఆయన రాజకీయ జీవితానికే వాడుకున్నారని విమర్శించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడుగురు బి. ఆర్.ఎస్ ఎమ్మెల్యేల అవినీతి అక్రమాలపై రేవంత్ రెడ్డి ఎటువంటి విచారణ లు చేపట్టకపోవటాన్ని హరీష్ రెడ్డి ప్రశ్నిస్తూ, సీ.ఎం. రేవంత్ రెడ్డితో వారికి లోపాయకారి సంబందాలు ఉన్నాయని ఆరోపించారు. వారు ఎప్పుడు కాంగ్రెస్ లో చేరుతామా అని ఎదురు చూస్తున్నారని నిందించారు. సి.ఎం రేవంత్ వారితో కప్పం కట్టించుకోటానికి చూస్తున్నారని హరీష్ రెడ్డి విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బి.జె.పి ని గెలిపించాలని ఆయన పజలను కోరారు. పొత్తుల కోసమే కేసీఆర్..మోడీనీ కలుస్తున్నారని జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టి పారేస్తూ, ఎంతో మందిని అవమానించిన కే.సీ.ఆర్ తో కలిసి ప్రయాణం చేసే అవకాశమే లేదన్నారు. ఎన్నో అవినీతి, అక్రమాలకు పాల్పడిన కే.సీ.ఆర్ జైలుకు వెళ్ళే సమయంలో ఇటువంటి ప్రచారం చేయటం విచారకరమన్నారు. సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్. కె.శ్రీనివాస్, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ విజీత్ వర్మ, జిల్లా సెక్రెటరీ పప్పు పటేల్, ఓల్డ్ బోయినపల్లి డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ లు పాల్గొన్నారు.

## మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21): దోమ మండల పరిధిలోని పాలేపల్లి గ్రామంలో ఆంధ్రప్రభ విలేకర్ జె.దస్తయ్య స్వామి ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతి ర్లింగాల మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, దోమ మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21): దోమ మండలపరిధిలో ని మోత్కూర్ గ్రామంలో బంక అంజిలయ్యకొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ మృతుడి ఇంటికి వెళ్ళి వారి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్,లింగయ్య, ఇంద్రసేన్,షబ్బీర్, మొగులయ్య, వెంకటయ్య, రాములు, వెంకటయ్య, నర్సింలు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన డిపిఆర్ఓ ఆరిఫొద్దిన్‌కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 21): ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పని చేసినప్పుడే విధ్ధి నిర్వహణలో సంతృప్తి కలిగిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గద్వాల్ జిల్లాకు బదిలీపై వెళ్లిన జిల్లా పౌర సంబంధాల అధికారి మమ్మద్ ఆరిఫుద్దిన్ కు పాత్రికేయులు, సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. వీడుకోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అధికారులు, పాత్రికేయులతో సమన్వయం పరుచుకొని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో డిపిఆర్ఓ ఆరిఫుద్దిన్ కృషి అభినందనీయమని అన్నారు. డిపిఆర్ఓ సౌమ్యుడిగా ఉంటూ అందరిని కలుపుకొని పనిచేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాత్రికేయులను సమన్వయపరచుకొని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తన విధులను నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ కృష్ణ, సహాయ పౌర సంబంధాల అధికారి ప్రభాకర్, కార్యాల సిబ్బంది శ్రీనివాస్, సతీష్ కుమార్, నాగలక్ష్మి , దస్తమ్మ, జిల్లాలోని పాత్రికేయులు పాల్గొన్నారు.

## శ్రీ సద్గురు పాట్లి మహారాజ్ దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 21): తాండూరు పట్టణంలో నీ వినాయక చౌక్ ప్రాంతంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ సద్గురు పాట్లి మహారాజ్ దేవాలయాన్ని బుదవారం నాడు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సందర్శించారు పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ సీనియర్ నేత లతో కలిసి అయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ అభివృద్ధి కి అన్నీ విధాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు చేరుకొని నేతలతో సమావేశం నిర్వహించారు. అక్కడి నుండి నారాయణపేట జిల్లా కొస్గిలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మురలీ కృష్ణ గౌడ్, బాల్ రెడ్డి, బాను, గోపాల్ రెడ్డి, అనిల్, రవి గౌడ్, లక్ష్మా రెడ్డి, మల్లేశం, బతుల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21): మేడ్చల్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన అద్దాని సత్యనారాయణను మండలంలోని నూతన్ కల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పీఏసీఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, మండల్ కోఆప్షన్ సభ్యులు రుక్సానా యూనుస్ పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నోల్ల భాస్కర్లు బుధవారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో కొంతమంది యువత మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని చెడు మార్గం నుంచి మంచి మార్గానికి వచ్చేలా కృషి చేయాలని వారు కోరారు.

## అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం




దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21): దోమ మండలపరిధిలోని బొంపల్లి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాతృ భాష గొప్పదనం గురించి, తెలుగు భాష తియ్యదనంగురించి వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలుగు భాష ఉపాధ్యాయులు నీల్ సింగ్ , రేణుక మేడం, ప్రాతమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షఫీ, ఉపాధ్యాయులు, సీఆర్ పీ వెంకటేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21): దోమ మండలపరిధిలో ని గుము డాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బోయిని చిన్న సాయప్ప కుమారుడు గోవర్ధన్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, దోమ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు రామచంద్రా రెడ్డి, నరేష్ రెడ్డి,,మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోస్గిలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో పాల్గొన్న పట్నం దంపతులు



- పార్టీ పెద్దలలో ఖుషి ఖుషిగా ఉన్న మహేంద్రుడు
- సభకు పెద్ద ఎత్తున తరలిన పట్నం అనుచరులు

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః నారాయణ పేట జిల్లా కోసిగి లో బుదవారం నాడు జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా కు చెందిన పట్నం మహేందర్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. మాజీ మంత్రి ఎమ్ఎల్సి మహేందర్ రెడ్డి తో పాటు అయన సతీమణి అయిన వికారాబాద్ జిల్లా జెడ్ పి ఛైర్మన్ సునీత మహేందర్ రెడ్డి లు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ కుమార్ రెడ్డి మాజీ ఎంపీ మల్లు రవి తో కలిసి పట్నం మహేందర్ రెడ్డి సభకు హాజరయ్యారు. మహేందర్ రెడ్డి అనుచరులు, అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలి వెళ్ళారు. సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేందర్ రెడ్డి గురించి ఎంతో అనుకూలంగా ప్రస్తావించారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది

## ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





కొత్తూర్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 21): గ్రామాలు, తాండాల సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూర్ మండలంలో మహాత్మాగాంధీ జాతీ య ఉపాధిహామి పథకం నిధులు కోటి రూపాయలతో మండల పరిధిలోని గూడూరు, తీగాపూర్, మల్లాపూర్, సిద్ధాపూర్ గ్రామాలలో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి చేతులమీదుగా శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్లా హరినాథ్రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అభివృద్ధి పనులకు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.పల్లి మాజీ సర్పంచ్ అంబాటి ప్రభాకర్, గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, ఎల్లారం శేఖర్రెడ్డి, మల్లాపూర్ మాజీ సర్పంచ్ రామదాసునాయక్, అబ్బే జంగయ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో కలిసి పని చేస్తామని తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్

- కలిసి పనిచేసే ప్రసక్తే లేదు - ఓబీసీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్



పరిగి. మేజర్ న్యూస్. (ఫిబ్రవరి 21). తెలంగాణ రాష్ట్రంలో బిజెపితో కలిసి టిఆర్ఎస్ పార్టీ కలిసి పని చేస్తామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని ఓబీసీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అన్నారు. బుధవారం ప్రజా సంకల్ప యాత్ర లో భాగంగా బుధవారం పరిగికి చేరుకున్న యాత్ర పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటుచేసిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని కుటుంబ పాలన, అవినీతి పాలన, దొరల పాలన, నియంత పాలన కొనసాగించిన బీఆర్ఎస్ పార్టీతో పనిచేసే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా బీఆర్ఎస్ పార్టీ బిజెపితో కలిసి పనిచేస్తుందని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి ప్రధాని నరేంద్ర మోడీ ఒక మోడల్ అని దేశానికి మోడీ ఒక ఆదర్శమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపి పార్టీ గెలిచి మరో సారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు.



# పకడ్బందీగా పదో తరగతి, ఇంటర్ పరీక్షలు

- విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- పరీక్షా కేంద్రాల్లో వసతులు, లైటింగ్, ఫ్యాన్స్, త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలి
- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్, పదో తరగతి, పబ్లిక్ పరీక్షలు-2024. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా పరీక్ష కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు.బుధవారం అదనపు కలెక్టరేట్ ఛాంబర్లో తెలంగాణ ప్రభుత్వం ఇంటర్మీడియట్, పదో తరగతి, పబ్లిక్ పరీక్షలు-2024 కు సంబంధించి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి (డీఐవో) కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారిణి (డీఈవో) విజయకుమారి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటర్మీడియట్, పదో తరగతి, పబ్లిక్ పరీక్షలు-2024 నిర్వహణలో అధికారులు సమన్వయంతో తమ విధులు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు 139 పరీక్ష కేంద్రాలను, ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ప్రథమ సంవత్సరంలో 65,965, ద్వితీయ సంవత్సరానికి 65,495 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని వివరించారు. ఈనెల 28వ తేదీ నుంచి మార్చ్ 19 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు, ప్రథమ సంవత్సరం ఉదయం 9. నుండి మధ్యాహ్నం 12:00 వరకు, ద్వితీయ సంవత్సరానికి మధ్యాహ్నం 2.00 నుండి 5.00 వరకు జరుగుతాయని తెలిపినారు. పదో తరగతి పరీక్షలు మార్చ్ 18 నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్నారని, 231 పరీక్ష కేంద్రాల లో ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు, జిల్లా వ్యాప్తంగా ( రెగ్యులర్ 46834' ప్రైవేట్ 572) 47406 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షలు నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అవసరమైన పోలీసు బందోబస్తే ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల నుండి జవాబు పత్రాలను పగడ్బందీగా తీసుకువెళ్లేందుకు పోస్టల్ శాఖ సహకరించాలని, ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు రాస్తున్న ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షా సమయం కన్నా ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ఎవరికి కూడా అనుమతి లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, రాచకొండ, సైబారబాద్ పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

**-బిజెపి కార్యకర్తలకు పిలుపు -సంకల్ప యాత్ర గోడపత్రిక ఆవిష్కరణ -బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్**



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 21): బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు.. విజయ సంకల్ప యాత్ర ను జయప్రదం చేయాలని బిజెపి కార్యకర్తలకు తాండ్ర రవీందర్ పిలువునిచ్చారు. బుధవారం అనంతరం పార్టీ నాయకులతో కలిసి సంకల్పయాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. యాచారం పోలీస్ స్టేషన్ లో సభ కు అనుమతి ఇవ్వాలని హెడ్ కానిస్టేబుల్ రాములకు వినతి పత్రం అందజేశారు. ఈ యాత్రకు బిజెపి రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు. నాయకులు. ప్రజలందరినీ సభకు తరలించాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగని యాదయ్య. గోకి కార్ రమేష్. నక్క శ్రీనివాస్ యాదవ్. వీరబొమ్ముల శ్రీనివాస్. మారగోని శేఖర్. మల్లేష్. కొండవురం నాగరాజు. గడ్డం దయాకర్. సభావత్ గణేష్ నాయక్. భద్ర మోని సురేష్. మల్కాపురం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు వచ్చిన ట్రైనింగ్ పోలీస్ అభ్యర్థులతో సమావేశం





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21)ః ఆసిఫాబాద్, సిద్దిపేట, రామగుండం జిల్లాల నుండి 224 మందిజిల్లాకు శిక్షణకు వచ్చిన ట్రైనింగ్ పోలీస్ అభ్యర్థులతో జిల్లా శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ అదనపు ఎస్పీ మురళీధర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభ్యర్థులకు వసతులలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. శిక్షణ కేంద్రంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, క్రమశిక్షణ పైన అభ్యర్థులకు అవగాహనా కల్పించారు. ఆసిఫాబాద్ నుండి 55, రామగుండం నుండి 109, సిద్దిపేట నుండి 60 మొత్తం 224 మంది ట్రైనింగ్ అభ్యర్థులు శిక్షణ కొరకు జిల్లాకు వచ్చినట్లు తెలపారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాం నాయక్, ఆర్ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా విరాళం



కీసర,మేజర్‌న్యూస్ః కీసరగుట్ట గ్రామానికి చెందిన శ్రీ పోచమ్మ శ్రీ ఎల్లమ్మ, శ్రీ ఈదమ్మ మరియు నాభిశిల దేవాలయ నిర్మాణం కొరకు పెద్దలు హంబడ్ మోహన్ లాల్ చౌదరి స్వచ్ఛంధంగా రూ.75,116 విరాళంగా అందజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహాయం ఎల్లప్పుడు ఉంటుందని మోహల్‌లాల్ చౌదరి తెలియజేశారు.

# ఎమ్మెల్యే గాంధీ వ్యాఖ్యలు అర్థరహితం

కూకట్ పల్లి, మేజర్ న్యూస్:శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గాంధీ జిహెచ్ఎంసి కౌన్సిలింగ్ సమావేశం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ కొంతమంది కాంగ్రెస్ నాయకులు కొత్త బిచ్చగాళ్ళ అవతారం ఎత్తి వారికి సంబంధం లేని డివిజన్స్ లో ఎమ్మెల్యేకి కార్పొరేటర్లకు తెలియకుండా సమస్యలు పరిష్కరిస్తామని తిరుగుతున్నారని అనడం ఆయన అజ్ఞానానికి,అవగాహన రాయిత్యానికి నిదర్శనం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది సిందం శ్రీకాంత్ ఎద్దేవా చేశారు. జిహెచ్ఎంసి చట్టం ప్రకారం జిహెచ్ఎంసి పరిధిలో నివసిస్తున్న ప్రతి పౌరుడికి తనకు సంబంధం లేనటువంటి ఏ డివిజన్ కైనా ప్రాతినిధ్యం వహించొచ్చని ఆ డివిజన్ నుంచి పోటీ కూడా చేసే అవకాశం కల్పించిందని అటువంటప్పుడు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ గారితో కలిసి కాంగ్రెస్ నాయకులు పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే తప్పేంటి అని అయినా ప్రశ్నించారు, జిహెచ్ఎంసి చట్టం గురించి కనీస అవగాహన లేక బాధ్యతారహితంగా మాట్లాడం సిగ్గుచేటు

## సీఎం..సీఎం అంటూ కాంగ్రెస్ కార్యకర్తల నినాదాలు



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21): కొడంగల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో మొదటి సారిగా బుధవారం కోస్గి పర్యటనకు రావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల్లో నూతనోత్తేజం కనిపించింది. కోస్గిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, బహిరంగ సభ అనంతరం కొడంగల్ మీదుగా వెళ్తున్నారనే సమాచారంతో కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో గుమిగూడారు. ఈ క్రమంలో సీఎం కాన్వాయ్ అంబేడ్కర్ చౌరస్తాకు రాగానే సీఎం..సీఎం అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. గమనించిన సీఎం రేవంత్‌రెడ్డి తన కాన్వాయ్‌ను ఆపి అభివాదం చేస్తుండగా కార్యకర్తలు కాన్వాయ్ దగ్గరికి చేరుకొని కరచాలనం చేశారు. పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు పూలమాలలతో సన్మానించారు. అనంతరం కొడంగల్ మీదుగా రోడ్డుమార్గంలో సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

# పట్నం నూతన ఏసిపి, సీఐలను సన్మానించిన ఎన్.ఎస్.యు.ఐ నాయకులు





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21): ఇబ్రహీంపట్నం నూతన ఏసిపి, సీఐ లను సన్మానించిన నియోజకవర్గ అధ్యక్షులు నందకిషోర్. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలిస్ స్టేషన్ లో నూతనంగా భాధ్యతలు తీసుకున్న ఏసిపి, కె పీటర్ వాట్సాల రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి లను నియోజకవర్గ అధ్యక్షులు నందకిషోర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి, సందీప్, వింజమూర్ భరత్ రెడ్డి,భీమ్, అమర్నాథ్, యశ్వంత్ తదితలు పాల్గొన్నారు.

# ఆమనగల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ఆమనగల్లు సీఐగా విజయ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఆమనగల్లు సీఐగా విధులు నిర్వర్తించిన వెంకటేశ్వర్లు ఇక్కడి నుంచి బదిలీ కాగా ఆయన స్థానంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో సిఐగా విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ ఆమనగల్లు సిఐగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఆమనగల్లు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఉన్న రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా నిఘా ఉంచుతామన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని సిఐ హెచ్చరించారు.

## ఘనంగా టి.ఎన్.జీ.వో అధ్యక్షులు రవి ప్రకాష్ జన్మదినోత్సవం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః టీఎన్జీవోస్ మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాష్ 53వ, జన్మదిన వేడుకలు ఉద్యోగుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు.ఇందులో కేంద్ర సంగం ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ఈశ్వర్ తో పాటు జిల్లా కార్యదర్శి, కోశాధికారి భరత్, గిరికాంత్ లు, ఉపాధ్యక్షులు హరి , సంయుక్త కార్యదర్శి చాంద్, ఇసి సభ్యులు కార్తీక్ , మల్కాజ్గిరి యూనిట్ అధ్యక్షులు రాంచందర్ , మినిస్టరియల్ ఫోరమ్ అక్షయ్, యూనియన్ అడ్వైజర్ సంజయ్ సింగ్ పాల్గొన్నారు. బి. రవి ప్రకాష్ ను శాలువ - గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభకాంశాలు తెలిపారు.